మే దినోత్సవ అనుబంధంతో సహా

విశాలాంధ్ర

	ఎజంటుద్వారా/ పోస్టుద్వారా
నెలకు రు.	4.70 5.00
3 నెలలకు	14.00 15.00
6 నెలలకు	28.20 30.00
సంవత్సరమునకు	56.40 60.00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 20 పైసలు
చందా వివరాలు

VISALLAANDHRA Phone No: 75301

ఉదయం

★★★ Regd No: 203

విశాలాంధ్ర

సంపుటి 22 సంచిక 46 | విజయవాడ 1-5-72 సోమవారం | 8 పేజీలు 15 పై.

నవీన డిజైనులలో
స్వర్ణాభరణములు
సకాలంలో
తయారుచేసి ఇవ్వబడును
★
కటకం భాస్కరరావు
(రిజిస్టర్డ్ గోల్డ్‌స్మిత్ నెం. 257)
జెండా సందు,
విజయవాడ-1.

జంటనగరాలలో మేడే ఉత్సవ వివరాలు

హైదరాబాద్, ఏప్రిల్ 29

జంటనగరాలలో ఎ. ఐ. టి. యు. సి ఆధ్వర్యాన జరుగు ప్రదేశాలలో మేడే ఉత్సవాలు నిర్వహించబడతాయి.

ధర్మనార్ చౌరాస్తానుండి ఒక ప్రదర్శన బయలుదేరుతుంది. ఈ ప్రదర్శనలో ప్రాగా, ఆర్.టి.సి. ఆజమాబాద్ పార్శ్వికుల ప్రాంతం, మోండాకార్మికులు పాల్గొంటారు. ప్రభుత్వ ప్రెస్ ఎంప్లాయీస్, బందూఖాల్ జిందారి పార్శ్వికుల ప్రాంత కార్మికులలో జరిగిన మరో ప్రదర్శన నయాపూలినుండి బయలుదేరుతుంది. ఈ రెండు ప్రదర్శనలు క్లాక్‌టవర్‌వద్ద కలుసుకుంటాయి. అక్కడ ఉదయం గం. 10.30 కు జరిగే బహిరంగసభలో నగర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్ర, శ్రీ యం. ఎం రంగారావు, శ్రీ సలాంషాహిదిలు ప్రసంగిస్తారు.

సికింద్రాబాద్‌లో రైల్వే స్టేషన్‌వద్ద ఎదురుగా గల సుభాష్ విగ్రహం వద్ద బహిరంగ సభ జరుగుతుంది. కంటోన్‌మెంట్ బోర్డు కార్మికులు, రైల్వే కార్మికులు, ప్రెస్, హోటల్ కార్మికులు పాల్గొనే ప్రదర్శన కంటోన్‌మెంట్ గార్డెన్‌నుండి బయలుదేరి బహిరంగసభ స్థలానికి చేరుకుంటుంది.

ఉదయం 10.30 గంటలకు బోయిగూడలో జరిగే బహిరంగసభలో శ్రీ జి. ఎల్లమందారెడ్డి శ్రీ ఆర్. ఎం రంగారావులు ప్రసంగిస్తారు.

పనిపగర్ కార్మికుల ప్రదర్శన మీర్‌పేట్ పనిపగిర్‌లగుండా పాగి పనిపగర్‌లో బహిరంగసభ జరుగుతుంది. ఈ ప్రదర్శన సుద్దేశించి శ్రీ పి. నాగేశ్వరరావు, శ్రీ మహమ్మద్ యూసఫ్, శ్రీ జి. రామతుందర్ ప్రభృతులు ప్రసంగిస్తారు.

ఉస్మా. యస్. ఆర్. ఇ. కార్మికుల సమావేశం పాయింత్రం ఆరు గంటలకు దారుషిఫగర్‌లో జరుగుతుంది. ఈ సమావేశంలో శ్రీ కె. ఎల్. మహేంద్ర, శ్రీ పి. నాగేశ్వరరావులు ప్రసంగిస్తారు.

తమ తమ ఫ్యాక్టరీలలో వకాశాలను అవిస్మరించి యీ కార్యక్రమాలలో పాల్గొని మేడే ఉత్సవాలను జయప్రదం చేయవలసిందిగా ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధించబడిన యూనియన్లను విజ్ఞప్తి చేయబడింది.

భాషలిస్టు దేశాలలో కార్మికుల జీవన విధానాన్ని వివరించే తెలుగు చిత్రాలు పనిపగర్, రామానగరిలలో పాయింత్రం ప్రదర్శింపబడతాయి.

కేరళలో మేడే క్రీడోత్సవాలు ప్రారంభం

తిరువనంతపురం, ఏప్రిల్ 30

రెండు రోజుల పాటు జరిగే మేడే క్రీడోత్సవాలను ప్రవారోగ్య, ఇంజనీరింగ్ శాఖలకు చెందిన ఒక క్రీడాకారుడు ప్రారంభోత్సవం చేశాడు.

కేరళ రాష్ట్రప్రభుత్వంచే నిర్వహింపబడుతున్న యీ క్రీడోత్సవాలు సెంట్రల్ స్టేడియమ్‌లో ప్రారంభమయ్యాయి.

ఈ క్రీడోత్సవాలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 20 వేల రూపాయలు మంజూరు చేసింది.

భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ యస్. ఏ డాంగే ఎ. ఐ. టి. యు. సి పేరున ఒక ట్రోఫీని దానమిచ్చాడు.

క్రీడోత్సవాలలో 24 క్రీడా యూనియన్లు సంస్థల తరపున 484 మంది క్రీడా కారులు పాల్గొంటున్నారు.

క్రీడోత్సవాలు ఒక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యాన మేడేనాడు నిర్వహింపబడటం దేశంలోనే మొదటిసారిగా క్రీడోత్సవాలను ఒక క్రీడాకారుడు ప్రారంభించటం ఒక ప్రత్యేకత.

అమెరికా సాయం ముసుగులో సి.ఐ.ఎ.

వాషింగ్టన్, ఏప్రిల్ 30

అమెరికా విదేశ సహాయ అధికార్ల ముసుగులో ఉన్న సి. ఐ. ఎ ఏజెంట్లు లావోస్‌లో ఇంకా తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు.

లావోస్‌లో వి అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఆధిపతి ధార్లిన్‌మాన్ ఈ విషయం స్వయంగా వెల్లడించాడు. వాషింగ్టన్‌లో వారం రోజులపాటు సంప్రతింపులు జరిపిన అనంతరం విన్న ఆయన వియంతియానే బయల్దేరాడు.

లావోస్‌లో తమ సహాయక సంస్థ సి. ఐ. ఎ ఇంకా తోడ్పాటు విస్తుందనీ, "ఇప్పుడు వంచుకునే ఒప్పందం" మేరకు ఈ తోడ్పాటు వివరం జరుగుతున్నదనీ ఆయన చెప్పాడు.

భారత్-పాక్ శిఖరాగ్రసమావేశానికి ప్రాతిపదిక

ఢిల్లీ - ఇస్లామాబాదు సంయుక్త ప్రకటనలో వెల్లడి; మే చివర లేదా జూన్ మొదటివారంలో ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

భారత ప్రధాని శ్రీమతి గాంధీ, పాక్ అధ్యక్షుడు భుట్టోల మధ్య శిఖరాగ్ర సమావేశానికి ప్రాతిపదిక ఏర్పడిందని నేడు విడుదలచేసిన భారత-పాక్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ ప్రకటనను ఇస్లామాబాదు, ఢిల్లీలలో ఒకేసారి విడుదల చేశారు.

శ్రీమతి గాంధీ, భుట్టోలు మే మాసాంతంలో గాని, జూన్ నెలారంభంలోగాని న్యూఢిల్లీలో సమావేశమవుతారు. తదుపరి అవసరమనుకొనే తేదీని తర్వాత నిర్ణయిస్తారని సంయుక్త ప్రకటన తెలిపింది.

ఇరుపురు నాయకుల మధ్య జరగనున్న చర్చలకు కావలసిన ప్రాతిపదికను దూరాలు ఏర్పరిచారు. వారు చర్చించబోయే అంశాలను నిర్ణయించారు.

వారి అవ్వగించిన కర్తవ్యం నిర్వహించేందుకు ప్రత్యేక దూతలు అనేక సమావేశాలు జరిపారు.

చర్చలుగారవప్రదంగా, ఇరుపక్షాల అభిప్రాయాలనూ పరస్పరం గౌరవించుకునే నిష్ఠంగా జరిగాయి.

గతనంవత్సరం విషాదకర పరిణామాల అనంతరం భారత్, పాక్ ప్రతినిధులు తమ తమ ప్రభుత్వాల తరపున కలుసుకోగలిగిన ప్రత్యక్షంగా సంప్రదింపులు ఇదే ప్రథమమని సంయుక్త ప్రకటన తెలిపింది.

1968 కాన్ఫరెన్స్ సమావేశం తదుపరి భారత - పాక్ దేశాధినేతల సమావేశం ఎన్నడూ జరగలేదు.

గత నాలుగునెలలుగా మొదట మ్యూరీలోనూ ఆ తర్వాత రావల్పిండిలోనూ చర్చలు జరిగాయి. భారత్ తరపున శ్రీ డి. పి. ధార్, పాక్ తరపున అజీజ్ అహ్మద్ చర్చల్లో పాల్గొన్నారు.

చర్చల వివరాలను నేటి సంయుక్త ప్రకటన వెల్లడించలేదు.

సంయుక్త ప్రకటన పూర్తి పాఠం

భారత ప్రధాని శ్రీమతి గాంధీ, పాక్ అధ్యక్షులు భుట్టో ప్రత్యేక దూతలు విన్న ఇస్లామాబాద్‌లో చర్చలు ముగింపు అనంతరం వేడు విడుదల చేసిన సంయుక్త ప్రకటన పూర్తి పాఠం ఇలా వుంది:

"పాకిస్తాన్ అధ్యక్షులు, భారత ప్రధాని ప్రత్యేక దూతలు 1972 ఏప్రిల్ 26 మంది 29 వరకూ, మ్యూరీ, రావల్పిండిలలో సమావేశమయ్యారు. భారత ప్రధాని ప్రత్యేకదూత శ్రీ డి. పి. ధార్‌కు భారత ప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఎహోయ కార్యదర్శి శ్రీ ఎ. యస్. చిబ్, డైరెక్టర్ శ్రీ పి. యన్. హక్సర్, పి ఎస్ టు డైరెక్టర్ శ్రీ యస్. పి. ఇగోటా, ఏర్పందిన అధికారి శ్రీ ఎ. జె యం. హోంజీ, ప్రెస్ ఆఫీసర్ శ్రీ కె. యస్. భట్, అండర్ సెక్రటరీ శ్రీ భూస్. దయాళ్, రిసెర్చి ఆఫీసర్ శ్రీ కె. కపూర్‌లు సాయపడ్డారు."

"పాకిస్తాన్ అధ్యక్షుని ప్రత్యేక దూత అజీజ్ అహ్మద్‌కు అధ్యక్షుని ప్రత్యేక సహాయకుడు రఫీరజా, విదేశాంగ శాఖ కార్యదర్శి ఇక్తిదార్ అలీ, రాయబారి నజ్రత్ హైదర్, డైరెక్టర్ జనరల్ అఫైర్ అహ్మద్‌ఖాన్, విదేశాంగ శాఖ డైరెక్టర్ జనరల్ అబ్దుల్ సత్తార్ సాయపడ్డారు.

గత పంవత్సర విషాద పరిణామాల అనంతరం భారత పాకిస్తాన్ ప్రతినిధులు కలుసుకోగలగడం, తమ తమ ప్రభుత్వాల తరపున ప్రత్యక్షంగా చర్చించుకోగలగడం యిదే ప్రథమం ప్రత్యేక దూతలు అనేక పర్యాయాలు జరిపిన సమావేశాలు అర్థవంతమైన వాతావరణంలో జరిగాయని, పరస్పర అవగాహనకు దోహదం చేశాయని, ఈ సమావేశాలు ఫలప్రదమయ్యాయని ఇరుపక్షాలూ భావిస్తున్నాయి.

"భారత్, పాక్ అధ్యక్షులు కూడా కలుసుకుంటున్నారు. భారత ప్రధాని ఇంకా అధ్యక్షులకి అందజేశారు. ఆ సందర్భంగా తనకూ, తన ప్రతినిధి వర్గ పట్ల అంతా అపూర్వ ఆదరణ చూపి నందుకు అభినందించాడు. ప్రత్యేక దూతలు వారికి అప్పగించిన కర్తవ్యాన్ని నిర్వహించాడు. పాకిస్తాన్ అధ్యక్షుడు, భారత ప్రధాని మంత్రి మధ్య జరగనున్న సమావేశానికి కావలసిన వాతావరణాన్ని ఏర్పరిచారు, వారి తర్వాత చర్చించవలసిన అంశాలను నిర్ణయించారు. ఈ సందర్భంగా అనేకఅంశాలతోపాటు ఉపఖండం లో శాంతిసాధనకు తోడ్పడే అంశాలను ముఖ్యంగా చర్చించారు."

"పాకిస్తాన్ అధ్యక్షుడు, భారత ప్రధానిని పేర్కొన్నారు.

ఆక్రమిత అరబ్ భూభాగం విముక్తికి కృత నిశ్చయం

ఈజిప్ట్ - సోవియట్ సంయుక్త ప్రకటన పునరుద్ఘాటన

మాస్కో, ఏప్రిల్ 30

దురాక్రమణకు గురి అయిన్న అరబ్ దేశాలు, ఇజ్రాయిల్ ఆక్రమిత భూభాగాలను తిరిగి పొందడానికి ఇతర సాధనాలు ఏవి యోగించడు సకారణమైనదని దానికి వారు కట్టుబడి ఉన్నారని సోవియట్ ఈజిప్ట్ సంయుక్త ప్రకటన విన్న స్పష్టీకరించింది.

"ఆరబ్ ప్రజల కృతనిశ్చయాన్ని ఇర్దలా చేసేందుకు, అరబ్ దేశాల ప్రగతిని వ్యతిరేకించే వర్గాలు, వారి ఎజెంట్లు తమ సహకారాన్ని వదులుకోలేదని ఇటీవలి మాసాలలో పలు సందర్భాలు స్పష్టంగా తెలుపుతున్నాయి. రాజకీయ పరిష్కారాన్ని భగ్నం చేసి, సామాన్య వాదుల డిమాండ్లకు అరబ్ ప్రజలు తల వొగ్గేలా చేయడానికి వారు కుట్రలు కొన సాగిస్తున్నారు అని సంయుక్త ప్రకటన తెలిపింది. "ఎక్సిమానియా సమ్యపై న్యాయమైన పరిష్కార సాధనకు పోరాడుతున్న అరబ్ ప్రజలకు సోవియట్ యూనియన్ తన కృతనిశ్చయాన్ని ప్రకటించింది.

విన్న మాస్కోలో విడుదల చేసిన సంయుక్త ప్రకటనను టాస్ ప్రకటించింది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నేవ్, ప్రధాని కొసిగిన్‌లతో ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ గత మూడు రోజులుగా చర్చలు జరిపాడు. వరస్పరం పూర్తి విశ్వాసం,

(మిగతా 7వ పేజీలో)

మద్రాసులో ఉపాధ్యాయ ప్రదర్శకుల అరెస్టు

మద్రాసు, ఏప్రిల్ 30

అరికవేతనం డిమాండ్‌చేస్తూ తమిళనాడు విద్యాసంస్థ వివాసగృహం ఎదుట నేడు ప్రదర్శన జరిపిన ఉపాధ్యాయులను అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో కాసన మండలి పట్టుబడ్డాడు. తమిళనాడు ప్రాథమిక పాఠశాలల టీచర్ల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ ముత్తుస్వామి కూడా వున్నాడు.

త్వరలో కేరళ ఆర్థిక మంత్రి ప్రమాణస్వీకారం

కొచ్చిన్, ఏప్రిల్ 30

ఈ వారాంతంలో కేరళ కొత్త ఆర్థిక మంత్రి (కాంగ్రెస్) ప్రమాణ స్వీకారం చేస్తారు. కేరళ హోంమంత్రి శ్రీకరుణాకరన్ వెలిక్కుడ పై విషయం చెప్పారు.

సోవియట్ ఆశాభావం

భారత్ - పాక్ ప్రత్యేక ప్రతినిధుల మధ్య ప్రస్తుతం కుదుగుతున్న చర్చలవల్ల పరస్పరికాలు లభించగలవనే ఆశాభావాన్ని సోవియట్ దినపత్రిక ప్రావ్దా వెలిబుచ్చింది.

ఈ చర్చల విషయం దక్షిణాసియా పరిస్థితిపై ప్రభావాన్ని కలుగచేయడమే కాక ప్రపంచంలో శాంతి సాధనకు తోడ్పడే అంశాలను ముఖ్యంగా చర్చించాయని పత్రిక పేర్కొన్నది.

కె. ఎల్. రావు ఢిల్లీ పయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

భారత్ విద్యుత్, ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. యల్. రావు నేడు ఢాకా మండి ఢిల్లీ బయలుదేరారని ఐ ంగ్లా రేడియో ప్రకటించింది.

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 30

విజయవాడలో నేడు రికార్డు అయిన అత్యధిక ఉష్ణోగ్రత 104.0 ఫారన్‌హీట్ డిగ్రీలు.

మేడే సెలవు

మే ఒకటవ తేదీ, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మా కార్యాలయానికి సెలవు. కావున రెండవతేదీ పత్రిక వెలువడదు. మే మూడవ తేదీన పునర్దర్శనం.

మేనేజర్,
విశాలాంధ్ర.

శ్రీ తిరుపతిరెడ్డి పై పోలీస్ ఎస్. ఐ. దౌర్జన్యం

ఎస్. ఐ. ను తక్షణమే సస్పెండ్ చేయాలని శ్రీ ఈశ్వరరెడ్డి డిమాండ్

కడప, ఏప్రిల్ 30

కడపజిల్లా పోరుమామిళ్ల పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు దౌర్జన్య చర్యలు మితిమీరిపోతున్నాయి. ఈ పోలీస్‌స్టేషన్ ఇటీవలి కాలంలో అవినీతికి ఆలవాలమైపోయింది.

ఏప్రిల్ 21 న కాలూకా కమ్యూనిస్టు నాయకుడైన శ్రీ తిరుపతిరెడ్డిని అకారణంగా లాకీతో దాడుతూ పోలీస్‌స్టేషన్‌కు తీసుకు రావడం జరిగింది.

ఘటన వివరాలు

పోరుమామిళ్లలో శ్రీ యం. వి. చెన్నారాయుడుపై రిజైర్వ్ పోలీసు శ్రీవీరయ్యాదుల్ దున్న గొడ తగాదా వచ్చింది. తనకు పోలీసు పద్దతి ఎలాగైనా వుంటుందని శ్రీ వీరయ్య దూషణకు పూనుకున్నాడు. అందుకు అక్షేపణ తెలిపిన శ్రీ చెన్నారాయుడును కొట్టాడు. తరువాత జరిగిన దౌర్జన్యాన్ని గురించి పోలీసుస్టేషన్‌లో శ్రీ చెన్నారాయుడు మీద పెట్టుకున్న ఎట్టింపునే నాడుకు లేక పోయారు, చివరకు గ్రామ పెద్దలు, సమితి అధ్యక్షులు శ్రీ దాలారెడ్డి తదితర జరిగిన అన్యాయాన్ని శ్రీ చెన్నారాయుడు వివరించారు. గ్రామ పెద్దలు గోడ వద్ద గల స్థలాన్ని పరిశీలించి శ్రీ వీరయ్యను చీవాట్లు పెట్టి తిరిగారు పరిష్కరించారు.

పెద్దమనుషులు చెప్పినట్లుగా శ్రీ చెన్నారాయుడు ఎనిమిదో తేదీన గోడ పెట్టి కొనసాగుతుండగా శ్రీ వీరయ్య బాకుతో మూడు పోట్లు పొడిచి ఇంట్లో దూరి తలుపులు మూసుకున్నాడు.

పోలీసులకు ఈ వార్త తెలిసింది. సబ్ ఇన్‌స్పెక్టర్ మధాకర్, కానిస్టేబుల్స్‌తో నేరం జరిగిన స్థలానికి వచ్చి వీరయ్యను పిలుచుకొని పోతుండగా దారిను కూడా స్వాధీనం చేసుకొని పోలీసులతో శ్రీ తిరుపతిరెడ్డి కోరాడు. దీనితో సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ తిరుపతిరెడ్డిని అరెస్టు చేసి పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తీసుకు వెళ్ళాడు. వందలాది ప్రజలు స్టేషన్‌కు వెళ్ళి పోలీసు దౌర్జన్యాన్ని విరసించగా శ్రీతిరుపతి రెడ్డిని వదిలి పెట్టారు.

శ్రీ చెన్నారాయుడును ఎన్నో విధాలాదేది స్తున్న శ్రీ వీరయ్యనుపోలీసు ఉద్భోధిస్తూ వచ్చారు, చివరకు దాకుతో పొడిచిన ఆ నేరస్తుణ్ణి వగొరవంగా పోలీస్‌స్టేషన్‌కు

(మిగతా 7వ పేజీలో)

మే దినోత్సవం

సిటీ కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన

మే డే సందర్భంగా సిటి కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన కొత్తపేట వేణుగోపాల్ చౌక్‌లో మే 1 వ తేదీ రాత్రి 9 గంటలకు శ్రీ తమ్మిన పోరరాజు అధ్యక్షతన బహిరంగ సభ జరుగుతుంది.

సభలో శ్రీయుతులు బూరుగడ్డ సీతారామయ్య, దానరి నాగభూషణరావు, మహ్మద్ రఫీఅలీ (ఎం. ఎల్. ఎ) ప్రసంగిస్తారు.

పెట్రల్ హైలాండ్స్‌నుండి మధ్య కోస్తాకు విముక్తియోధుల పురోగమనం

బిసదిసనుండి కీలుబొమ్మ సేనల పరాక్

3 ముఖ్యపట్టణాల స్వాధీనం : లక్షలాది ప్రజలకు విజ్ఞప్తి

సైగాన్, ఏప్రిల్ 30

పెంట్రల్ హైలాండ్స్ ఉత్తర రక్షణ శ్రేణినుండి, మధ్య కోస్తాలోని బిన్ దిన్ ప్రాంతం తూర్పు దిక్కున ఉన్న జిల్లా ముఖ్య పట్టణం టామ్‌కాన్‌నుండి కీలుబొమ్మ సేనలు నేడు వాపసు అయ్యాయని యుద్ధ రంగంనుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

అత్యధిక మూలు బాంబు దాడులు జరిపి టామ్‌కాన్ విముక్తి యోధులు దాడిచేసినపుడు కీలుబొమ్మ సేనలు పారిపోయాయి.

టామ్‌కాన్ విముక్తి కావడంతో బిన్‌దిన్ ప్రాంతంలో లక్షలాది మంది వివసించే ఉత్తర భాగమంతా దాదాపు విముక్తిపొందినట్లయింది. దక్షిణ వియత్నాంలో కల్లా అత్యధిక జనాభాగల బిన్‌దిన్‌లో మొత్తం 10 లక్షలమంది వివసిస్తున్నారు.

ఉత్తర బిన్‌దిన్‌లో హైవే.1 ను కూడా విముక్తిసేనలు వశం చేసుకున్నాయి. ఇది మధ్యకోస్తా నుండి రాజధాని సైగాన్‌కు దారితిస్తుంది.

ఏ పి వార్తాసంస్థ కథనం మేరకు

(మిగతా 2 వపేజీలో)

భారత కమ్యూనిస్టుపార్టీలో మేడే శుభదినాన విలీనం

సిటీ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 30

విజయవాడ సిటీ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ గుంటు వెంకయ్య ఒక కరపత్రం ద్వారా ఈ క్రింది ప్రకటన చేశాడు:

అతివాద ప్రజాతంత్ర శక్తుల ఐక్యతా లక్ష్యం పాదసుపు ఎసిసి కార్యక్రమ ప్రాతిపదికపై ఐక్య ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించాలని గత ఒయిదు సంవత్సరములుగా సిటీ కమిటీ కాంక్షిస్తూ వచ్చింది.

యీ లక్ష్యంతో ముందుకు సాగుతున్న భారత కమ్యూనిస్టుపార్టీలో మేడే శుభదినాన విలీనం కావాలని యీ కమిటీ నిర్ణయించినది.

సాధ్యమైనంతవరకు చిన్నాభిన్నముగా చీలిపోయిన కమ్యూనిస్టు ప్రజాతంత్ర శక్తులను ఐక్యపరిచే మార్గంలో మేము తీసుకున్న నిర్ణయాన్ని వర్గాన్ని యీ కమిటీ అత్యుదయ శక్తులు ఆహ్వానిస్తాయని విశ్వసిస్తున్నాం.

మేడేహిరంగసభలో మూతనంగా ఎన్ను కోబడిన పార్టీ కార్యదర్శికి లెనిన్ భవన్‌కు చెందిన రాయ్యమొల్లు అందచేయడం జరుగుతుందని ఆయన ప్రకటించాడు.

సిటీ కమ్యూనిస్టు కమిటీ ఎర్పాటు చేస్తున్న మే డే సభకు వెలాది మంది హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరాడు.

"ఉద్యోగాలు కావాలి! డిగ్రీలొద్దు"

హైదరాబాద్, ఏప్రిల్ 30

"మాకు ఉద్యోగాలు కావాలి! డిగ్రీలొద్దు!"

నేడు వందలాదిమంది విద్యార్థులివిన్న నినాదంతో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణ ప్రతిధ్వనించింది.

డిగ్రీ వర్గాలు పంచే స్నాతకోత్సవ తంతును విద్యార్థులంతా వెడు బహిష్కరించారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారంవద్ద వారంతా ప్రదర్శన జరుపుతూ ఎవికివారి ఎట్టాలు తమ కక్కర్లేదనీ, తిండిపెట్టే ఉద్యోగాలు కావాలనీ డిమాండ్ చేశారు.

స్నాతకోత్సవ భవనం ఆవరణలోకి విద్యార్థులు రాకుండా పోయుర పోలీసులు అడ్డుకున్నారు. ఒక దశలో విద్యార్థులపై చేయి చేసుకున్నారు.

విద్యార్థులంతా సైకార్యుడు వట్టుకొని వినాదాలిస్తూ దాలాపేపు ప్రదర్శన జరిపారు.

వ్యవసాయ వట్టభద్రులపు ప్రభుత్వ ఉద్యోగ ఎందాలనీ, అగ్రికల్చరల్ అసిస్టెంట్‌లకు వెలనమ్మేళ్లు పెంచాలనీ, పారం గ్రాడ్యుయేట్లను ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చెయాలనీ వారు డిమాండ్ చేశారు.

"అన్నపూర్ణ"గావెన్నుకవే ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాలులేక ఎస్టలతో వీధులు ఎడ్డారు తిరిగే వ్యవసాయ వట్టభద్రులు 1000 మంది ఉన్నారని స్థానార్డుడు తెలిపాడు.

విశాలాంధ్ర

1972 మే 1 సోమవారం

మే దినోత్సవం

ప్రపంచ ప్రజానీకానికి ప్రధానశత్రువులైన అమెరికా సామ్రాజ్య వాదులను, వారి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని వియత్నామ్ వీర ప్రజానీకం చావుదెబ్బలు తీస్తున్న మహత్తర సమయంలో నేడు మే దినోత్సవం జరుగుతూంది.

చికాగోలో 1886 లో పని గంటల నిర్ణయం కోసం తమ రక్తాన్ని ధారపోసిన అమెరికా కార్మికవర్గం నేడు తమ దేశంలోని యితర ప్రజాతంత్ర అభ్యుదయ శక్తులను కలుపుకొని అమెరికా సామ్రాజ్య వాదులు వియత్నామ్‌లో సాగించుతున్న మారణ హోమానికి వ్యతిరేకంగా బహిష్కండమైన ప్రదర్శనలు జరుపుతున్నారు అమెరికా యుద్ధోన్మాద శక్తులను అమెరికా నడిగడ్డ మీదనే ఈ శక్తులు నేడు సవాలు చేస్తున్నాయి.

సోవియట్ తదితర సోషలిస్టుదేశాలు. పెట్టుబడిదారీ దేశాలలోని అశేష శ్రామిక ప్రజానీకం ఇండో చైనా ప్రజల విముక్తి పోరాటానికేగాక, మిగిలిన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో ప్రజలు సాగించుతున్న జాతీయ విముక్తి పోరాటాలకు తమ అండదండలు యిస్తున్నారు.

సయావలనవాదానికి, సామ్రాజ్యవాద యుద్ధ కూటాలకు సైనిక నియంత్రిత్వాలకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపితంగా శ్రామిక వర్గం వర్ధమాన దేశాల ప్రజాతంత్ర, అభ్యుదయ శక్తులు నేడు సాగించుతున్న పోరాటాలలో ఒక మహోజ్వల ఘట్టం 7½ కోట్ల బంగ్లాదేశ్ ప్రజల విముక్తి.

అమెరికా సామ్రాజ్యవాదుల చెనాపిడివాదుల మద్దతుతో పాకిస్తాన్ సైనిక నియంతలు బంగ్లాదేశ్ విముక్తి పోరాటాన్ని నాశనంచేయడానికి చరిత్రలోనే కనీ వినీ ఎరుగని నరహత్యా కాండ సాగించారు.

బంగ్లా విముక్తి పోరాటానికి అండగా నిలబడిన భారత దేశంపై పాక్ సైనిక మూకలు దండయాత్ర చేశాయి బంగ్లాదేశ్ విముక్తి పోరాటానికి సాయపడ్డ నేరానికి భారత దేశంపైకి అమెరికా సామ్రాజ్య వాదులు తెమ నప్తమ నౌకాదళాన్ని తూడా దించారు. కాని తోలిసోవిట్ట్ శ్రామికమహారాజ్యం సోవియట్. భారత దేశానికి బంగ్లా ప్రజలకు అండగా నిలబడిన ఫలితంగానే అమెరికా సామ్రాజ్యవాదులు తమ నప్తమ నౌకాదళంతో తోక ముడిచారు. స్వతంత్రబంగ్లా తిరుగులేని వాస్తవంగా అవతరించింది.

బంగ్లాదేశ్ విముక్తితో భారత ఉపఖండంలో నవశకం ఆరంభమైంది. జాతీయ ప్రజాతంత్ర విప్లవ పురోగతికి యిదివరకెన్నడులేని అవకాశాలు ఏర్పడ్డాయి.

పార్ల మెంటు మధ్యంతర ఎన్నికలు, బంగ్లాదేశ్ విముక్తి శాసనసభ ఎన్నికల సందర్భాలలో భారత దేశంలోని మితవాద, మతవాద శక్తులు, అతివాద విచ్ఛిన్నకర శక్తులు తిరుగులేని దెబ్బతిన్నాయి. వామపక్ష ప్రజాతంత్ర అభ్యుదయ శక్తులు బల పడ్డాయి. మౌలిక ఆర్థిక సామాజిక మార్పులకై దేశాన్ని వామ పక్ష దిశగా ఈ శక్తులు మళ్ళించాయి.

సయావలసవాద, గుత్త పెట్టుబడిదారీ, భూస్వామ్య విధానాలను అంతి మొందించడానికి బహిష్కండమైన కార్మిక, కర్షక, మధ్యతరగతి ప్రజాపోరాటాలు సాగించడానికి యిదివరకెన్నడూ లేని అనుకూల పరిస్థితులు నేడు భారత ప్రజల ముందున్నాయి,

దేశంలో వామవాక్ష దిశగావచ్చిన మొన్న ఫలితం గానే గత 20 సంవత్సరాలుగా ఎన్నడూలేనంత సమైక్యతా భావం భారత కార్మిక వర్గంలో యాపొందుతూంది.

ఈ సంవత్సరం మే దినోత్సవాన్ని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, హింద్ మజ్దూర్ సభ, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లు కలసి సంయుక్తంగా జరపడానికి యిచ్చిన పిలుపు పారిశ్రామిక సంబంధాలను పునర్వ్యవస్థీకరించడానికి జరుపుతున్న ఉమ్మడి యత్నం ఇట్టి సమైక్యతా భావానికి, సమిష్టి కార్యాచరణ విధానానికి చిహ్నం.

గత సంవత్సర కాలంలో దేశంలోను, మనరాష్ట్రంలోను అనేక కార్మిక, కర్షక, మధ్య తరగతి ప్రజల పోరాటాలు జరిగాయి. కార్మికవర్గానికి మధ్యతరగతి ఉద్యోగులకు మధ్యనున్న అంతరాన్ని ఈ పోరాటాలు తగ్గించాయి. సమైక్యత పెంపొందించాయి. కార్మికులసమ్మెహక్కును దెబ్బతీసే బ్లాక్ బిల్లుకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ లో కార్మికవర్గం ఐక్యపోరాటం జరిపి ఆబిల్లును వెనక్కు-కొట్ల గలిగింది. నేడు స్టేట్ బ్యాంకు, ఆంధ్రాబ్యాంకుఉద్యోగులు జరుపుతూన్న పోరాటాలు ఆర్థిక కోర్కెల కోసంగాక, ట్రేడ్ యూనియన్ ప్రాథమిక హక్కులకోసం ప్రజాతంత్ర విధానాలకోసం సాగుతున్నాయి.

కార్మికవర్గంలోను, మధ్యతరగతి ఉద్యోగులలోను, నేడు ప్రదీప్తమౌతున్న నూతన చైతన్యాన్ని ఈ పోరాటాలు విదితం చేస్తున్నాయి.

మౌలిక ఆర్థిక సామాజిక మార్పుల కోసం ప్రజలిచ్చిన తీర్పును అమలు జరిపించడానికి జరుగబోయేదేశవ్యాపిత పోరాటాలకు ఈ మే దినోత్సవం నాంది కాబోతున్నది.

అందుచే వచ్చే సంవత్సరంలో జరుగనున్న విస్తృత ప్రజా పోరాటాలకు సన్నాహక దినంగా ఈ మే దినోత్సవాన్ని ఆంధ్ర ప్రదేశ్ కార్మికవర్గం జరుపుకుంటుందని ఆశిస్తున్నాం.

మే దినోత్సవం వర్ధిల్లాలి!

కార్మిక, కర్షక, మధ్యతరగతి ప్రజాపోరాటఐక్యత వర్ధిల్లాలి!

విజయవాడలో ఒక గంట సమ్మె

విజయవాడ, ఏప్రిల్ 29

అలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పిలుపు నందుకొని నేడు విజయవాడలో అన్ని బ్యాంకుల ఉద్యోగులు ఒకగంట సమ్మె చేశారు.

విజయవాడ బ్యాంక్ యంప్లాయీస్ యూనియన్ సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. వి. గంగాధరరావు నాయకత్వాన ఆంధ్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంముందు ప్రదర్శన జరిగింది.

గుంటూరులో బ్యాంక్ ఉద్యోగుల ప్రదర్శన

గుంటూరు, ఏప్రిల్ 29

గుంటూరులో వివిధ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు నేడు విసనకర్ర బ్యాడ్జీలు ధరించి పనులకు హాజరయ్యారు.

నేటి రిలే నిరాహార దీక్షలో పాల్గొనుచున్న ఎన్. వి. ఎస్. ఎన్. శాస్త్రి, పి. టి. ఆర్. ఆంజనేయులు, ఎస్. రామారావు, పి. ఆంజనేయులు, యస్. వాసుదేవరావు, జి. హెచ్. ఆర్. మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నేటి మధ్యాహ్నం 2 గంటలకు విజయవాడలో వివిధ బ్యాంకులకు చెందిన 200 మంది ఉద్యోగులు ఆంధ్రాబ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు విరహ ప్రదర్శన జరిపారు.

సాయంత్రం 7 గంటలకు నిరాహార దీక్ష శిబిరం ముందు బ్యాంక్ ఉద్యోగుల సభ జరిగింది.

తణుకులో రిలే నిరాహార దీక్షలు

తణుకు, ఏప్రిల్ 29

తణుకులో ఈ నెల 28 తేదీ మంది బ్యాంక్ ఉద్యోగులు రిలే నిరాహారదీక్షలు జరుపుతున్నారు.

నిన్నటి రిలే నిరాహారదీక్షలో శ్రీ డి. నరసయ్య పాల్గొన్నారు. నేటి రిలే నిరాహార దీక్షల్లో శ్రీయుతులు శ్రీరాములు, యం. నరసింహారావు పాల్గొన్నారు.

వట్టణంలో వివిధ బ్యాంకుల ఉద్యోగులు ఆంధ్ర బ్యాంకుముందు విరహన ప్రదర్శనలు జరుపుతున్నారు.

పాలకొల్లులో

పాలకొల్లు, ఏప్రిల్ 29

ఆంధ్రా బ్యాంక్ మేనేజ్‌మెంట్ మొండి వైఖరికి నిరసనగా స్థానిక ఆంధ్రాబ్యాంకు ఎదుట యీ రోజు రిలే నిరాహారదీక్షలు ప్రారంభమయ్యాయి.

ఈ దీక్షలో ట్రేయుతులు వి. పాండురంగారావు, కె. రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు. వట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుబ్బారావు, ఏమిటి సత్యిందు శ్రీ సాంబ మూర్తిలు నిరహార వ్రతులకు పూలమాలలు వేశారు. ఇతర పార్టీల నాయకులు కూడ వచ్చి నిరహార వ్రతులకు మద్దతు తెలిపారు.

రాష్ట్రంలోని యితర ప్రాంతాలలో మాదిరిగానే స్థానిక బ్యాంక్ ఉద్యోగులందరు ఆంధ్రబ్యాంక్ ఎదుట పెద్ద ప్రదర్శనజరిపారు.

నెల్లూరులో రిలే నిరాహార దీక్ష

నెల్లూరు, ఏప్రిల్ 29

నేడు రెండవ రోజు నెల్లూరులో బ్యాంకు ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేశారు.

శ్రీ యుతులు కె. ఆర్. కె. కృష్ణ, ఎం. వి. రామారావు, వి. నాగమోహన్ రావు, కె. జీవన్‌సింగ్, వి. ఇలామయ్యలు నిరాహారదీక్ష కొనసాగించారు.

పరంగల్‌లో

నేడు వరంగల్‌లో రెండవ దశం రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి.

నేటి నిరాహారదీక్షలో శ్రీ కృష్ణమూర్తి టి. వి. కె. రావులు పాల్గొన్నారు.

అంతకు ముందు వట్టణంలోని అన్ని బ్యాంకులకు చెందిన ఉద్యోగులు ఆంధ్ర బ్యాంకు ఎదుట ప్రదర్శన చేశారు.

వాల్ తీమ్ మధ్యవర్తిత్వానికి ఇరువర్గాల తిరస్కృతి

వారాం, ఏప్రిల్ 28

వియత్నాం సమస్యపై మధ్యవర్తిత్వం వహిస్తానని తాను చేసిన విజ్ఞప్తిని అమెరికా, వియత్నాంలు తిరస్కరించాయని వారాం ప్రధాన కార్యదర్శి కర్ట్ వాల్‌తీమ్ ఇన్న ఇక్కడ తెలిపాడు.

"ప్రస్తుతానికినామధ్యవర్తిత్వాన్ని కాము అంగీకరించాలనుకోవడం లేదని ఇరువర్గాలూ మాకన ప్రాయంగా తెలిపాయి". అని న్యూయార్క్ టైమ్స్‌పత్రిక్రిన ఇంటర్వ్యూలో అయన చెప్పాడు.

ఇరువర్గాలూ ఆక్కడి పైనిక పరిణామాలు ఏలా వుంటాయో వేచి చూడాలను కుంటున్నాయని వాల్‌తీమ్ అన్నాడు.

మధ్యవర్తిత్వం వహిస్తే తాను విస్పష్ట రంగా "గౌరవ ప్రదమైన మధ్యవర్తిత్వాన ఉండాలను కుంటున్నానని చెప్పాడు.

అమెరికా నిందారోపణలు

వాషింగ్టన్, ఏప్రిల్ 28

పారిస్‌లో శాంతి చర్చలు ప్రారంభ మయిన రోజునే "దక్షిణ వియత్నాంలో ఉత్తర వియత్నాం బారీఎత్తున దాడులు చేసింది" అమెరికా ప్రభుత్వ ప్రతినిధి రాబర్ట్ మెక్లోస్కీ విన్న ఆరోపించారు.

సమరశీల ఎ. ఐ. టి. యు. సి నాయకులు

ఎస్. ఎ. డాంగే
ప్రధాన కార్యదర్శి

★

మిరాజ్‌కర్
అధ్యక్షులు

ఆంధ్రబ్యాంక్ ఉద్యోగుల సమ్మె పోరాటం

కోర్కెలు ఆమోదించకపోతే దేశ వ్యాపితంగా సమ్మె

బ్యాంక్ ఉద్యోగుల నాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29

రెండుమూడు రోజుల్లో ఆంధ్రబ్యాంక్ వివాదాన్ని పరిష్కరించకపోతే దేశవ్యాపితంగా సమ్మె చేయవలసిందిగా పిలుపివ్వటం జరుగుతుందని ఫిల్లీ స్టేట్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి హెచ్. యల్. పర్యానా తెలియచేశారు.

శ్రీ పర్యానా అలిండియా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు కూడా.

ఆంధ్రా బ్యాంక్ ఉద్యోగులు 52 రోజుల సమ్మె పోరాటానికి తొడ్పాటుగా ఢిల్లీలో యిరోజు 10 వేల మంది బ్యాంకు ఉద్యోగులు రెండు గుంటలపాటు సమ్మె జరిపారు. రాజధానిలో బ్యాంక్ కార్యకలాపాలన్నిన సమ్మె వల్ల ఎక్కడి వక్కడ స్తంభించి పోయాయి.

ఆంధ్ర బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్‌లోనే సభ్యులుగా అధికార్ల సిబ్బంది పుండే వివాదాన్ని వివాదాన్ని పరిష్కరించడంలో సంబంధిత పులకు ఆంధ్ర బ్యాంక్ మేనేజ్‌మెంట్ విరాకరిస్తున్నదని శ్రీ పర్యానా అన్నాడు. వివాదాన్ని పరిష్కరించడానికి ఐదుగు అధికార్లతో మేనేజ్‌మెంట్ నగ పాధింపు ధర్మాలు తినుకుంటున్నది.

సంబంధిత పులకు మెనేజ్‌మెంట్‌ను తీసుకురావటంలో కార్మిక మంత్రి అశక్తత ప్రదర్శించడంవల్లనే శ్రీ పర్యానా ఆళ్యాన్ని వెలిబుచ్చాడు.

పంజాబ్, హర్యానాలలో 50 మందిపై ఎన్నికల పిటిషన్లు

చండీగఢ్, ఏప్రిల్ 28

పంజాబ్ ముఖ్యమంత్రి బైర్‌సింగ్ ఎన్నిక పవల్ చేస్తూ పంజాబ్, హరియానా హైకోర్టులో విన్న పిటిషను దాఖలు చేయబడింది.

ఆకాలీదళ్, జనసంఘం బలపరిచిన ఇండిపెండెంటు అభ్యర్థి రాజేంద్రసింగ్‌ను ఓడించి బైర్‌సింగ్ అనంతపూర్ సాహిబ్ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యాడు.

ఆకాలీ నాయకుడు కపూరింగ్‌లేలా పిటిషన్ దాఖలుచేశాడు.

పంజాబ్, హరియానాలలో మొత్తం 50 మంది కానన పత్యంపై ఎన్నికల పిటిషన్లు పెట్టారు. ఎన్నికల పిటిషన్ల దాఖలుకు నిన్న ఆఖరిరోజు.

రక్షణ పరికరాల ఎగుమతికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28

రక్షణ సరికరాలను పెద్ద ఎత్తున ఎగుమతి చేయాలని భారత్ నిర్ణయించింది.

కేంద్ర రక్షణోత్పత్తుల మంత్రి శ్రీ వి. పి. భక్తా నేడు లక్‌సభలో ఈ విషయాన్ని తెలియ చేశాడు. పైనిక పరికరాలను ఎగుమతి చేసేందుకు ప్రభుత్వ రంగంలో ఒకసంస్థనునెలకొల్పే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన చెప్పాడు.

కాన్పూర్ ఫ్యాక్టరీ పని ప్రారంభం

పైనిక అవసరాలకోసం కాన్పూరులో 40.1 కోట్ల వ్యయంతో నెలకొల్పుతున్న "స్టీల్ అండ్ అలాయ్ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభమయిందని శ్రీ భక్తా తెలిపాడు.

ఈ ఫ్యాక్టరీ ఆవసరమైన 88 రకాల ఉక్కు ఆయానాలను ఉత్పత్తి చేస్తుందని ఆయన చెప్పాడు.

రక్షణ పరికరాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించేందుకు తీసుకున్న వివిధ చర్యలను వివరిస్తూ, ఈ విషయంలో మనం గణనీయమైన అభివృద్ధిని సాధించామన్నాడు.

పేనల పరాజయం

(1 వ పేజీ తరువాయి)

పెంట్రల్ హైలాండ్స్ నుండి తూర్పున సముద్రతీరాన పాంతానికి పోగామిస్తున్న విముక్తియోధులకు నేటితో మొత్తం మూడు జిల్లా కేంద్రాలు వశమయ్యాయి.

నేడు టూమ్‌కాన్ వశంకాగా, విన్న మొన్న దాంగ్‌సాన్, హయ్‌ఆన్‌లు విముక్తి అయ్యాయి.

క్వాంగ్‌ట్రీ ముట్టడి

సైగాన్, ఏప్రిల్ 29

దక్షిణ వియత్నాం ఉత్తర రంగంలో ప్రాంతీయ రాజధాని క్వాంగ్‌ట్రీపై విముక్తి యోధులు అన్ని వైపుల నుండి దాడులు చేస్తున్నట్లు అమెరికా ఉన్నత సైనికాధికారి తెలియచేశాడు.

విమోదన దళాల విమాన విధ్వంసక కరమ్మిల కాల్పులవల్ల ఒక్క హెలికాప్టర్ కూడ క్వాంగ్‌ట్రీని వీడుకోలేక పోతున్న దని యీ అధికారి చెప్పాడు.

దక్షిణ వియత్నాం ఉత్తర రంగంలో 25 కిలోమీటర్ల ప్రాంతం విముక్తియోధుల ఆదీనంక్రింద ఉన్నది.

హైవే వన్‌పై ప్రయాణం చేస్తున్న దక్షిణ వియత్నాం కీలుబొమ్మ సైన్యంపై విముక్తియోధులు దాడి చేస్తున్నారు. దాదరిక ప్రభుత్వ రాజధాని హ్యూకి తరిలే ఒకే ఒక మార్గం హైవేవన్.

రెండు రోజుల క్రితం విముక్తియోధులు హ్యూకి నదివొడ్డు, దాంగ్‌హా వట్టణాన్ని విముక్తిచేసి క్వాంగ్‌ట్రి వట్టణాన్ని చుట్టు ముట్టారు.

క్వాంగ్‌నది వద్దపున్న కీలుబొమ్మ ప్రభుత్వ రక్షణకోసే విముక్తి యోధుల ధాటికి తట్టు కోలేక చిన్నభిన్నమైపోయింది.

విమోదన దళాలు కీలుబొమ్మ సైన్యాలను పారద్రోలి క్వాంగ్‌ట్రి వట్టణ దక్షిణ భాగానికి చేరుకున్నారని ఎ. ఏ. ప్రాన్స నంత విలేకరి తెలియచేశారు

విముక్తియోధులు ముందుకు పురోగమిస్తుండగా అమెరికా దాంబర్లు, నప్తమ నౌకాకాశం నౌకలు దాడులు చేస్తున్నాయి.

క్వాంగ్‌ట్రీ వట్టణంలో 40 మంది అమెరికా సంతాదార్లు వున్నారని అమెరికా అధికారులు తెలిపారు.

హ్యూ వట్టణంపై రెండువైపుల దాడి

రాదరిక ప్రభుత్వ రాజధాని హ్యూవట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో కీలుబొమ్మ ప్రభుత్వ సైన్యాల రక్షణ వలయాన్ని చేదించిన విముక్తి యోధులు నగరంపై ఉత్తర, నల్వైపు నుండి దాడులు చేస్తున్నట్లు అమెరికా ఉన్నత సైనికాధికారి తెలియచేశాడు.

విమోదన దళాల విమాన విధ్వంసక కరమ్మిల కాల్పులవల్ల ఒక్క హెలికాప్టర్ కూడ క్వాంగ్‌ట్రీని వీడుకోలేక పోతున్న దని యీ అధికారి చెప్పాడు.

దక్షిణ వియత్నాం ఉత్తర రంగంలో 25 కిలోమీటర్ల ప్రాంతం విముక్తియోధుల ఆదీనంక్రింద ఉన్నది.

హైవే వన్‌పై ప్రయాణం చేస్తున్న దక్షిణ వియత్నాం కీలుబొమ్మ సైన్యంపై విముక్తియోధులు దాడి చేస్తున్నారు. దాదరిక ప్రభుత్వ రాజధాని హ్యూకి తరిలే ఒకే ఒక మార్గం హైవేవన్.

రెండు రోజుల క్రితం విముక్తియోధులు హ్యూకి నదివొడ్డు, దాంగ్‌హా వట్టణాన్ని విముక్తిచేసి క్వాంగ్‌ట్రి వట్టణాన్ని చుట్టు ముట్టారు.

క్వాంగ్‌నది వద్దపున్న కీలుబొమ్మ ప్రభుత్వ రక్షణకోసే విముక్తి యోధుల ధాటికి తట్టు కోలేక చిన్నభిన్నమైపోయింది.

విమోదన దళాలు కీలుబొమ్మ సైన్యాలను పారద్రోలి క్వాంగ్‌ట్రి వట్టణ దక్షిణ భాగానికి చేరుకున్నారని ఎ. ఏ. ప్రాన్స నంత విలేకరి తెలియచేశారు

విముక్తియోధులు ముందుకు పురోగమిస్తుండగా అమెరికా దాంబర్లు, నప్తమ నౌకాకాశం నౌకలు దాడులు చేస్తున్నాయి.

క్వాంగ్‌ట్రీ వట్టణంలో 40 మంది అమెరికా సంతాదార్లు వున్నారని అమెరికా అధికారులు తెలిపారు.

బాంగ్‌సాన్ విముక్తి

సైగాన్, ఏప్రిల్ 29

కొస్తా ప్రాంతం బిన్‌దిన్ రాష్ట్రంలోని జిల్లా ముఖ్యవట్టణం బాంగ్‌సాన్‌ను ఆదివారం విముక్తిసంపతిలో దళాలు యాల్లా విముక్తి చేశాయి.

ఈ వట్టణానికి రక్షణగావున్నకీలుబొమ్మ ప్రభుత్వ దళాలతో పోరాడిపోయాడు అనంతరం విముక్తి దళాలు విజయాన్ని సాధించాయని ప్రకటించాయి.

'మేడే' ఉత్సవాల్లో పాల్గొనండి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ పిలుపు

విజయవాడ, ఏప్రిల్ 30

అంతర్జాతీయ కార్మికదినమైన మేడే ఉత్సవాలలో విరివిగా పాల్గొని తమ కర్తవ్యా నిర్వహణకు దృఢదీక్షను ప్రకటింపవలసిందిగా ఉపాధ్యాయులను కోరుతూ విన్న యించబడ్డ సమావేశమైన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. "మేడే" నాడు జరిగే కొటి ఉద్యోగులు, కార్మికులు సమావేశాల్లో పాల్గొని సంఘటిత శక్తికి, త్రమ జీవుల ఐక్యతకు, వరిపిడితను బాపటంలోని ఉపాధ్యాయులను కార్యవర్గం కోరింది.

శ్రీ చేబ్రోలు లక్ష్మినారాయణ ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి గత సమావేశమునుండి జరిగిన కార్యకలాపము లపై వివేదిక విన్నాడు. శ్రీ యుతులు పి. వి. సుబ్బారాజు, డి. సత్యనారాయణ రాజు, మాంటి రామకృష్ణారావు, పి. జనార్దనరావు, పి. ఇ. యస్. మోహిన్, యస్. వెంకట్రాయుడు, వై. భాస్కరరావు వగైరాలు ఈ సమావేశానికి హాజరైనారు.

అంబర్ నాథ్ పోలీసు కాల్పులపై న్యాయ విచారణ

బొంబాయి, ఏప్రిల్ 29

ఇక్కడికి 60 కిలో మీటర్ల దూరంలో గల అంబర్‌నాథ్‌లో ఏప్రిల్ 24వ తేదీన పోలీసులు జరిపిన కాల్పులపై న్యాయ విచారణ జరిపిస్తామని మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ పి. పి. నాయక్ వేరు రాష్ట్ర కానన మండలిలో ప్రకటించాడు.

ఈ సంఘటనలో 8 మంది మరణించిన విషయం పాఠకులకు విదితమే.

520 క్వింటాళ్ళ బియ్యం, ధాన్యం స్వాధీనం

హైదరాబాద్, ఏప్రిల్ 29

శ్రీకాకుళంజిల్లా నరసన్నపేట రామకృష్ణా రైస్‌మిల్‌లో మండి గత పోలీసులు విహారాణ అధికారులు 520 క్వింటాళ్ళ బియ్యాన్ని, ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

కొచ్చిన్ పిపియార్డుకు శంకుస్థాపన

కొచ్చిన్, ఏప్రిల్ 29

కొచ్చిన్ షిప్ యార్డ్ నిర్మాణానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు శంకుస్థాపన చేశారు.

ఈ పండగ్యంగా జరిగిన ఒక ఉత్సవంలో శ్రీమతి గాంధీ ప్రసంగిస్తూ, నార్గవ పంచవర్ష ప్రణాళికలో నౌకా రవాణా లక్ష్యాలను సాధించవలసిన అవసరం ఎక్కువగా వుందన్నారు. 40 లక్షల ఉన్నుల సరకులను మనదోతలద్వారానాణా చేయాలని నార్గవ పంచవర్ష ప్రణాళికలో లక్ష్యంగా పెట్టుకున్నారు.

మనం విదేశాలకు ఎగుమతిచేసే సరకులలో 21 శాతం మాత్రమే మన నౌకలలో రవాణా చేయబడుతూ విదారించవలసిన విషయం, అందువల్ల నార్గవ పంచవర్ష ప్రణాళికలో నౌకా రవాణా లక్ష్యాలను సాధించవలసిన అవసరం ఎక్కువగా వుందన్నారు.

షిప్‌యార్డును శంకుస్థాపన చేయనంతం దిగా ప్రధాని శ్రీమతి గాంధిని కేంద్ర నౌకా రవాణాశాఖ మంత్రి శ్రీ రాజనారాయణ్ కోరుతూ ఆసియాలో నౌకారవాణాను ఎక్కువగా చేస్తున్న దేశాలలో జపాన్ మొదటి స్థానాన్ని, భారత్ ద్వితీయ స్థానాన్ని ఆక్రమించాయన్నారు.

కొచ్చిన్ షిప్‌యార్డు నిర్మాణానికి ప్రత్యేక ప్రాముఖ్యత వున్నదని, ఉపాధి కల్పనకు, మన ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుకునేందుకు ఇదోక తార్యం అని శ్రీమతి గాంధి అన్నారు.

ఆవశ్యకయోరోలో రెండవ రక్షణ దళంగా వనిచేసే వాణిజ్య నౌకా దళాన్ని పెంపుచేసుకోవలసిన అవసరముందని ఇటీవల చేసిన ప్రకటనలు దుడాపు చేశాయన్నారు.

జపాన్‌కు చెందిన మిట్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ సహకారంతో కొచ్చిన్ షిప్ యార్డు నిర్మింప బడుతుంది.

కేరళ మంత్రివర్గ పనితీరుపట్ల సంతృప్తి

ఎటువంటి విభేదాలు లేకుండా కేరళ సంయుక్తపుటకు ప్రభుత్వం వనిచేస్తున్న తీరుపట్ల ప్రధాని శ్రీమతి గాంధి సంతృప్తిని వ్యక్తం చేశారు.

ప్రధాని శ్రీమతి గాంధితో ఇక్కడ 25 నిమిషాలపాటు జరిపిన మూస్లిమ్ లీగ్ నాయకులు శ్రీ అబ్దుల్ రహిమాన్ ఇపాకి తంగర్ ప్రతినిధులకారికి తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్, గవర్నర్ శ్రీ విశ్వనాథన్‌లతో కూడా శ్రీమతి గాంధి చర్చలు జరిపారు.

బహిరంగ సభలో ప్రసంగం

ఆంతరిక, విదేశాంగ విధానాలను ఊపాందించడంలో భారత్ స్వతంత్ర వైఖరిని అవలంబిస్తుందని, ఏ ఇతర దేశము మనపై వత్తిడి తేలేదని శ్రీమతి గాంధి నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

శక్తివంతమైన దేశాలు "తెల్లదొరల మనస్తత్వం" ఇంకా వదులుకోలేదు. మనం ఏ మార్గంలో నయవించాలో, ఎవరితో స్నేహం చేయాలో, ఎవరితో స్నేహం చేయకూడదో చెప్పటానికి ప్రయత్నిస్తున్నాయి అని ఆమె అన్నారు.

మన సమాజంలో దుర్గుణాలు వున్నాయి. వాటిని తొలగించటానికి మన మెంతో కృషి చేస్తున్నాము, కాని వేలాని మైళ్ళ దూరంలో కూర్చొని మనమేమి చేయాలో, ఎమిచేయకూడదో చెప్పటం వారి పని కాదు అని అన్నారు.

ఆసియా దేశాలు సంపూర్ణ వడే విధానము కొనసాగిస్తే, ఆసియా ఖండం ఐరోపా వేతమైనది కాలేదు, ఒకరికి ఒకరు సంపూర్ణతకు దిగటం విరమించి, ఒకరి కొకరు ఏలా సహకరించుకోవాలి అనే విషయాన్ని గురించి ఆలోచించాలి అని ఆమె అన్నారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధుల సమావేశంలో

ఎన్నికల వాగ్దానాలను అమలు వరచేందుకేకాక, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు సమైక్యంగా కృషిచేయవలసిందిగా కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి మహాసభ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి గాంధి కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

ముస్లిమ్‌లీగ్‌తో వివాదం

ముస్లిమ్‌లీగ్ సుతత్వ స్వభావం, కేరళ మంత్రివర్గ సుస్థిరతపై దాని వరిణామాలు శేషం వ్రశ్నలకు ఈరోజు జరిగిన మూతమేనని ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

బెంగళూరుకు బయలుదేరి వెళ్ళేముందు కొచ్చిన్ విమానాశ్రయంలో ఒక ప్రశ్నకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా అమె పైవిషయం చెప్పారు.

ముస్లింలీగ్‌తో ఎటువంటి వివాదం లేదు. ఇవన్ని వ్రశ్నలకు చేసిన ఈరోజుగానాలు మాత్రమే అని ఆమె అన్నారు.

కేరళ ఐక్యసంపుటన ప్రభుత్వం సుస్థిరత

కె. పి. సి. సి. మహాసభ రాజకీయ తీర్మానాన్ని వివరిస్తూ ఆంథోని పునరుద్ఘాటన

కొచ్చిన్, ఏప్రిల్ 30

శ్రీ అచ్యుతమీనన్ నాయకత్వాన గల ఐక్యసంపుటన కాంగ్రెస్ ప్రభుత్వానికి తోడ్పాటును పునరుద్ఘాటిస్తూ కేరళప్రదేశ్ కాంగ్రెస్ కమిటి విన్న రాజకీయ తీర్మానాన్ని ఆమోదించింది. మంత్రివర్గంలో కాంగ్రెసుపార్టి కొనసాగుకుంటని తీర్మానం తెలియజేసింది.

3 రోజులపాటు జరిగిన సమావేశం నిన్న ముగిసింది.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధానకార్యదర్శి, కాసర పత్యంటు శ్రీ ఎ. కె. ఆంథోని వత్రికా విలేకరులతో నేడు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం కొనసాగడం అవసరమని తమ పార్టీ భావిస్తున్నదని తెలియజేశాడు. ప్రభుత్వాన్ని నడిపిస్తం చేయడం కూడా అవసరమని తమ పార్టీ భావిస్తున్నదని అన్నాడు. ఆర్థిక సామాజిక రంగాలలో వీలైనంత త్వరలో విన్న దార్శనిక మైన మార్పులు తెమకురావటానికి వీల్లుగా, ఆర్థిక సామాజిక విషయాలకు సంబంధించిన కాంగ్రెసు పార్టి తీర్మానాలను అమలు వరచటానికి ఇది అవసరమని తెలియజేశాడు. ఎలాంటి జాప్యం లేకుండా ఈ తీర్మానాలను అమలు వరచాలని కాంగ్రెసు భావిస్తున్నదని అన్నాడు.

ప్రస్తుత సమావేశంలో ఆమోదించిన తీర్మానాలపై, రవరాబ్ధ చర్యలు తనుగాని విషయాన్ని గురించి చర్చించే విమితం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుల సమావేశాన్ని మే 8 వ తేదీన ఎర్నాకులం చేయడం జరిగిందని తెలియచేశారు.

కాంగ్రెస్ ఆర్థిక మంత్రి కె॥ శ్రీ. టి.

వియత్నామ్ వర్ధిల్లాలి తెలిపాయి.

దాంగ్‌హాన్ వట్టణం హోయ్ వట్టణాలకు 10 కిలో మీటర్ల దూరంలో వున్నది. హోయ్ నది రోజుల ప్రకటనే విముక్తి అయింది.

నిక్సన్‌పై చైనా విమర్శ

ఇండోచైనాలో అమెరికా ఆధ్యక్షుడు రిచర్డ్ న

అంతర్జాతీయ శ్రామికవర్గ మహా పర్వదినం మేడే

(ప్రత్యేక అనుబంధం)

కార్మికోద్యమ మహానేతలు మార్క్స్, లెనిన్, ఎంగెల్స్



అంతర్జాతీయ గీతం

ఆకరి మంటచే మంపం లాడే
అనదుందరు లేరండోయ్
హింసారతివి విహింపలేక
ఈవడించిరది ధర్మమ్మెల్లా
మంచిదినాడు రాణున్నాయి
మనకందరకు లేరండోయ్
.....
.....
అంతర్జాతీయ కార్మిక పద్మమే
ఆశేష మానవ కులమైపోవున్.

1934 మేడే

ఆంధ్ర కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భావం

ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ 1934 మేదినాడు ఆవిర్భవించింది. వరిగ్గా ఈ మేదినాటికి రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 38 సంవత్సరాలైంది.

* * *

1948 మేలోనే బొంబాయిలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రథమ మహాసభ జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో ట్రేడ్‌యూనియన్ ఉద్యమ పురోగతి

గత సంవత్సరకాలంలో జరిగిన కార్మిక, మధ్యతరగతి ఉద్యోగుల సమైక్య పోరాటాలు

గత సంవత్సరకాలంలో జరిగిన కార్మిక వర్గ పోరాటాలలో, ముఖ్యమైనవి, కార్మికుల సమ్మెహక్కును హరించి. కార్మికుల నెత్తిన 'ఆత్మక కార్మిక విధానాలను రుద్దుతూ, కార్మిక సంఘాల పునికిని (ఎదిత్వోద్యోగుల దయా దాక్షిణ్యాలపై వదిల వేసిన 'పారిశ్రామిక వివాదాల బిల్లుకు' వ్యతిరేకంగా జరిగిన ఆందోళనే అని చెప్పాలి. వేవనల్ అవార్డు కమిషన్ సిఫార్సుల ఆధారంగా తయారు చేసిన ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఎ. ఐ. టి. యు.సి, హింద్. యం. ఎస్. ఎ, ఐ. యన్. టి. యు. సి. లో ఒక భాగం, పి. ఐ. టి. యు యూనియన్లు, స్వతంత్ర ఫెడరేషన్లు, యూనియన్లు కార్మికమంత్రి ఎవిధంగానైనా పట్టుదలచేయ్యా లని తలపెట్టిన ఈ బిల్లును వ్యతిరేకంగా, పెద్దఎత్తున ఆందోళన గావించాయి. సమిష్ట పదమ్ములు, పథదం(ప్రదర్శనలు ఈ "పిల్లి బిల్లు" కు వ్యతిరేకంగాజరిగాయి.

ఈ బిల్లును వ్యతిరేకంగా విరసన పమ్మె చెయ్యాలని, నిర్ణయం కూడా తీసుకొన బడింది. కేంద్ర కార్మికమంత్రిపై ఈ బిల్లును అంగీకరించరాదని వత్తిడి తెచ్చింది. ఫలితంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ బిల్లును తప్పుగా చేయడానికి సాహసించలేకపోయింది.

రాష్ట్ర కార్మికవర్గ విజయం

నెడు కార్మికమంత్రిగా వచ్చిన శ్రీ అంజయ్య ఆ బిల్లు కాంగ్రెస్‌లో తిరిగి పోయిందని చెప్పాడు. అందువల్ల ఆంధ్ర ప్రదేశ్ కార్మికవర్గం ఈ విషయంపై పెద్ద విజయాన్నిసాధించింది. రాష్ట్రమందలికార్మిక వర్గ ఐక్యత ఈ విజయానికి మూలకారణం.

ఈ కాలంలో జరిగిన పెద్ద పోరాటాలలో రాష్ట్ర మందిని. యస్. బి. వోల్టా, ప్రభుత్వ సంస్థల కార్మికులు. టీచర్లు, మునుపు 3 లక్షల మంది ఐక్యంగా జరిపిన 66 రోజుల సమ్మె ప్రధానమైనది. ఈ పోరాటంలో పై తరగతులవాళ్లు పోరాట నిధిని ప్రభుత్వం

పెట్టుబడిదారుల దోపిడీ పెరిగినకొలదీ పారిశ్రామిక వివాదాల పెరుగుదల

పారిశ్రామిక సంబంధాలపై పెట్టుబడిదారీ ఆర్థికాభివృద్ధి ప్రభావం — ఒక పరిశీలన

దేశంలో ఆర్థికాభివృద్ధి జరగాలంటే దమ్మిడిపై మాట్లాడరాదంటూ ప్రకటించారు అందుకు ఇటీవల రాష్ట్రపతి, ప్రధాని మొదలు మంత్రుల వరకు ఉపన్యాసాలు చెబుతున్నారు. దమ్మిడి వలన ఉత్పత్తి కుంటుపడుతుందని అందువలన ఆర్థికాభివృద్ధి వెనుకబడిపోతుందని వీరి బాధ.

కాని దాస్తవం అది కాదు ఆర్థికాభివృద్ధి జరిగిన మేరకైనా కార్మికుల వేతనాలు, పనివరిస్థితులు జీవన ప్రమాణాలు అభివృద్ధి కాకపోవడం వలననే పారిశ్రామిక అశాంతి ఏర్పడుతుంది. ధరలు పెరిగిన మేరకు వినవేతనాలు తగ్గిపోయి, కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయి. అందువలన పారిశ్రామిక అశాంతి ఏర్పడుతుంది.

కార్మికుల ఉత్పాదకశక్తి పెరుగుతూంటే యజమానులు లాభాలు పెరుగుతున్నాయి. కాని ఆ లాభాల పెరుగుదల మేరకైనా కార్మికుల జీవనప్రమాణాలు పెరగడంలేదు.

ఇటీవల భారత పెట్టుబడిదారీవర్గం ప్రదోషవాదనకూడా లేనే త్రిదివి, ప్రభుత్వాలు అమలుపరించుతున్న గుత్తాధిపత్య విధ్వంసక చర్యలద్వారా పారిశ్రామిక పెట్టుబడి వేగకరణ వెనుకబడి పోతుందని వాదిస్తున్నారు.

కాని ఇదికూడా వాస్తవంకాదని అంకెల వివరాలు తెలియజేస్తున్నాయి. పారిశ్రామిక పెట్టుబడి పెరిగింది. కాని ఆ మేరకు కూడా కార్మికుల జీవనస్థాయి పెరగలేదు. ఇతర దేశాలకు పారిశ్రామిక పెట్టుబడి ఎగుమతి చేస్తున్నదిలాకు భారతదేశ గుత్త పెట్టుబడిదారీ వర్గం చేయుచుంది. పారిశ్రామిక పెట్టుబడి పెరగకపోతే ఇతరదేశాలకు పెట్టుబడి ఎలా ఎగుమతి అవుతుంది?

దేశంలో జరిగిన ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి వలితాలు శ్రామిక మధ్యతరగతి ప్రజల జీవితాలలో ప్రతిబింబించడం లేదన్న విషయం విశ్వవ్యాప్తమైన విషయం.

అందుకు కొన్ని ముఖ్యాంశాలను పరిశీలించడాం.

జాతీయాదాయం

పారిశ్రామిక పెట్టుబడి

మన జాతీయ దాయం 1950-51 నుండి 1968-69 నాటికి 94% పెరిగింది.

పారిశ్రామిక పెట్టుబడి వేకరణ 1951 లో 100 అనుకుంటే 1968 నాటికి 481.1కి పెరిగింది. అంటే దాదాపు 5 రెట్లు పెరిగింది.

కాని అదేసమయంలో ప్యాక్టరీ లలో పని అవకాశాలు, ఉద్యోగావకాశాలు ఈ స్థాయిలో పెరుగలేదు. ఉద్యోగావకాశాల మేరకు 1951 లో 100 అనుకుంటే 1968 నాటికి 163.0 మాత్రమే పెరిగింది.

ఇదే సమయంలో ధరలు కూడా విశ్వం పెరుగుతూ వచ్చాయి. 1952 లో 100 ఉండే టోక ధరల సూచి 1969 లో 211 పాయింట్లకు పెరిగింది.

అంటే దీనినిబట్టి తేలేదేమిటి? జాతీయ దాయం పెరిగింది. జాతీయదాయంతోపాటు పారిశ్రామిక పెట్టుబడి పెరిగింది. కాని ఈ మేరకు కార్మికులకు ఉద్యోగావకాశాలు పెరుగలేదు. ధరలు పెరిగిన వలితంగా వారి వినవేతనాలు పడిపోయాయి, వారి జీవన స్థాయి కూడా పెరుగలేదు.

ముందు నగదు రూపంలో కార్మికుల వేతనాల ఏవిధంగా పెరిగాయో చూద్దాం.

1951 నుండి 1967 వరకు పెట్టుబడి వేకరణ 481 శాతంపైగా పెరిగితే కార్మికుల వేతనాలు 360.0 శాతం మాత్రమే పెరిగాయి.

జీవన స్థాయి

పెట్టుబడి వేకరణ ఏడాదికి 25.4 శాతం ఉంటే కార్మికుల వినస్థాయి 1.42 మాత్రమే పెరిగింది. అంటే దేశంలో జరిగిన ఆర్థికాభివృద్ధితోపాటు వేతనాలు స్థాయి పెరగలేదని అర్థమవుతుంది.

ఉత్పాదకశక్తి

ఇదే కాలంలో కార్మికుల ఉత్పాదకశక్తి పెరుగుదల కనుగుణంగా కూడా జీతాలు వేతనాలు పెరగలేదు.

1951-69 లో నగదు వేతనాలు 98 శాతం పెరిగితే ఉత్పాదకశక్తి 98 శాతం పెరిగింది, ధరల పెరుగుదల మూలంగా వినవేతనాలు యథాతథంగానే ఉన్నాయి.

శ్రీ పరకాల పట్టాభిరామారావు

కాని ఉత్పాదకశక్తి 1951 తో పోల్చితే టొకరంగా రెట్టింపు అయిందన్నమాట.

ఉత్పత్తి పెరుగుదల

పారిశ్రామికోత్పత్తి సూచి 1951 లో 73.4 అనుకుంటే 1969 నాటికి 224.5 కు పెరిగింది, అంటే మూడు రెట్లు పెరిగింది.

పారిశ్రామిక వివాదాలు

ఆర్థిక పారిశ్రామికాభివృద్ధి రేటు, పెట్టుబడి వేకరణ ఏస్థాయిలో పెరుగుతున్నదో కార్మికులు ఉద్యోగావకాశాలు, వినవేతనాలు ఆస్థాయిలో పెరగకపోవడం వలితంగానే పారిశ్రామిక అశాంతి ఏర్పడుతుంది.

1951 లో 1163 పారిశ్రామిక వివాదాలు సంభవించితే 1969 నాటికి 2827 వివాదాలు సంభవించాయి. 1951 లో నష్టపడిన పని దినాల సూచి సంఖ్య 100 అనుకుంటే 1969 నాటికి 470.8 కి పెరిగింది.

1951 లో నగటున పారిశ్రామిక వివాదానికి 3410 పని రోజులుపోతే 1969 లో 7140 పని రోజులు పోయాయి.

సమ్మెలకు కారణాలు

పారిశ్రామిక వివాదాలలో సగభాగం ఎలా వెన్నులు, బోనసులు వేతనాల సమస్యలమీద జరిగాయి. మిగిలినసగం పెలుపు సమస్య, పనిగంటలు, ఇతరత్రా కారణాల వలన జరిగాయి.

యజమానుల లాభాలు పెరుగుతున్న కొలదీ ధరలు పెరుగుతున్న కొలదీ వేతనాలకొరకు జరిగే సమ్మెల సంఖ్య పెరుగుతూంది,

ఉత్పాదకశక్తి

ఇదే కాలంలో కార్మికుల ఉత్పాదకశక్తి పెరుగుదల కనుగుణంగా కూడా జీతాలు వేతనాలు పెరగలేదు.

1951-69 లో నగదు వేతనాలు 98 శాతం పెరిగితే ఉత్పాదకశక్తి 98 శాతం పెరిగింది, ధరల పెరుగుదల మూలంగా వినవేతనాలు యథాతథంగానే ఉన్నాయి.

సమ్మెలవలన నష్టపడిన పనిదినాలు

	పారిశ్రామిక వివాదాలు పాల్గొన్న కార్మికుల సంఖ్య (వేలలో)	రోజులవని నష్టం (వేలసంఖ్యలో)	నష్టపడిన పనిరోజులసూచీ
1951	1166	746	3977 100.0
1956	1203	729	6992 175.8
1961	1357	512	4919 123.7
1965	2556	1410	13846 348.0
1969	2827	1826	19048 479.0

సమ్మెలకు కారణాలు

	1	2	3	4	5	6
	వేతనాలకు సంబంధించి	బోనసుకు సంబంధించి	అలవెన్సులకు సంబంధించి	సమయానికి జీతాలివ్వకపోవడం	కార్మికుల తొలగింపు	ఇతర కారణాలు
1951	29.4	6.8	19.3	3.2	26.3	1026
1956	28.3	8.8	39.7	5.7	17.5	1103
1961	30.4	6.9	29.3	3.0	30.4	1316
1965	36.3	13.2	25.3	2.4	23.3	2534
1969	36.0	10.0	26.4	2.2	25.2	2627

ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి స్థాయి కను

బూర్జువా భవిష్యత్‌శాస్త్రం-మానవునిభవిష్యత్తు

రానున్న దశాబ్దాలలో మానవుని భవిష్యత్తు ఎలా ఉంటుంది? కాబోయే సాంకేతిక విప్లవవలితాలు మానవునిపై ఎట్టిప్రభావాన్ని కలిగిస్తాయి? 2000 సంవత్సరం నాటికి సమాజ స్వరూపం ఎలా ఉంటుంది?

ఈ ప్రశ్నలపై సమకాలీన భావుకులు సుదీర్ఘమైన తర్కాలు సాగిస్తున్నారు. వంద లాది పరిశోధనాకేంద్రాలు వెలిచెస్తున్నాయి.

ఏప్రియల్ 12 వ తేదీ "టైమ్స్ ఆఫ్ ఇండియా" వ్యతికాస్థాని "లేమాండ్" ప్రచురించిన ఒకవ్యాసాన్ని పునర్ముద్రించింది.

ఆ వ్యాసం ఇలా ప్రారంభమయింది.

"ఒక అమెరికన్ వినేదిక, దాని పేరు ఆరవ ముందే భవిష్యత్ కాస్త్రజ్ఞులలో (ఫ్యూచరోలజిస్ట్స్) తీవ్రమైనగలబాసు సృష్టించింది."

ఆ వినేదికను మెసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన నలుగురు ప్రముఖ రూపొందించారు. ఇటలీ పారిశ్రామికవేత్త అలెక్సాండర్ కింగ్ అధ్వర్యాన ఈ పరిశోధన జరిగింది. ఆ వినేదిక పేరు "పెరుగుదల పరిమితులు."

మానవకోటి భవిష్యత్తును గురించి ఈ వినేదిక కొన్ని విర్ధారణలకు వచ్చింది.

కంప్యూటర్ అందజేసిన వివరాల ప్రకారం జనాభా సంఖ్య, వారికి కావలసిన ఆహార ఉత్పత్తి, పారిశ్రామిక ఉత్పత్తి, వడివడిగా పెరుగుతున్నాయి. పారిశ్రామిక కరణ వలితంగా గాలి, నీరు మొత్తం వాతావరణం కలుషితమవుతున్నది. ప్రకృతి వనరులు, సారవంతమైన భూమి, త్రాగే నీరు, ఇవికాలు వగైరా తరిగిపోతున్నాయి. ఉదాహరణకు జనాభా సంఖ్య పెరుగుదలరేటు రామన్న 30 సంవత్సరాలు ఇలాగే సాగితే ఆ ప్రపంచ జన 351 కోట్ల జనాభా 2000 సంవత్సరానికి 700 కోట్లకు చేరుకుంటుంది. కనుక ఉత్పత్తి తగ్గింది, వాతావరణం కలుషితం గాకుండా చూడాలి, వినియోగాన్ని పరిమితం చేయాలి, జనాభా పెరుగుదలను అరికట్టాలి. వీటికి సంబంధించిన చర్యలను ప్రభుత్వాలు చేపట్టకపోతే ప్రపంచం ఒక మహా విపత్తును ఎదుర్కొనవున్నది. ఈ ఉపద్రవం 2000 సంవత్సరారంభంలో సంభవించవచ్చు, ఇది ఆ వినేదిక సారాంశం.

విధానాదాం మూర్తీభవించి ఉన్న ఈ వినేదిక సమకాలీన బూర్జువా సిద్ధాంత సంక్షోభాన్ని ప్రస్ఫుటంచెస్తున్నది.

బూరువా భవిష్యత్ శాస్త్రం

పశ్చిమ దేశాలలో సామాజిక శాస్త్రజ్ఞులు ఆర్థికవేత్తలు, మానవిక శాస్త్రజ్ఞులు, గణాంక వేత్తలు, టోక శాస్త్రజ్ఞులు గత 30 సంవత్సరాలలో సమాజ భవిష్యత్తును గురించి అనేక వేల గ్రంథాలు ప్రాశారు. పెద్ద ఎత్తున కోట్ల కొలది రూపాయలు వెచ్చించి ఈ పరిశోధనలు సాగిస్తున్నారు. "భవిష్యత్ పరిశోధన" నేడు పశ్చిమ దేశాలన్నింటిలో ఒక ఎదాన స్థానాన్ని ఆక్రమించింది, ముఖ్యంగాగత 10 సంవత్సరాలలో పెద్ద పెద్ద పరిశోధనలు, పరిశోధనా సంస్థలను నెలకొల్పి వేలాది పండితులతో పరిశోధనలు సాగిస్తున్నాయి. 1960-80 మధ్యకాలంలో వ్యక్తుల దొరతో ప్రారంభమయిన ఈ పరిశోధన నేడు సమిష్టి పరిశోధనగా మారింది.

భవిష్యత్ విద్యాలయాలు (గ్రంథాలయాలు, బుక్‌షాపులు వీటికి సంబంధించిన గ్రంథాలతో నిండి ఉన్నాయి, పత్రికలు పుంఖాను పుంఖంగా వ్యాసాలు ప్రచురించుతున్నాయి, రేడియో, టెలివిజన్‌లు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయి.

ఫ్రెడ్ బాడ్, డామన్, క్లైర్క్, హవన్‌బోన్, ఫ్రెడ్‌పోలక్, హెర్మన్‌కాన్, వైనర్, గార్‌బ్రైత్, ఆల్విన్‌టోఫ్లర్, దేవియర్ బెల్ (బెనెస్కో, డ్రకర్, రేమాండ్ ఆరన్ తదితరాల గ్రంథాలు ప్రపంచ మేధావులందరూ చదవవలసిన విద్యుత్ సరవరకూడా మానవునికి ఉన్నాయి.

అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్, హార్వర్డ్ ఇన్‌స్టిట్యూట్, రాండ్ కార్పొరేషన్, 1985 (ఫ్రాన్సు) (ప్రొబ్లమ్స్ ఆఫ్ ఫ్రాన్స్ (న. ఆర్మస్ట్రాంగ్ మేన్‌కైండ్ 2000 (బిటన్) రోమ్ క్లబ్ వియన్నా, ఓస్లో, పారిస్ నగరాలలోఉన్న ఇతర పరిశోధనా సంస్థలు ప్రధానమైనవి.

"ఫ్యూచరోలజీ" అనే పదాన్ని జర్మనీ సామాజిక శాస్త్రజ్ఞుడు ఫ్లెహీమ్ 1943 లో తన గ్రంథాలలో మొదటిసారిగా ప్రయోగించాడు. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు ఆయన అమెరికాకు ప్రవాసంవెళ్ళి అక్కడే స్థిరపడిపోయాడు. సామాజిక భవిష్యత్ అవగాహనను (పోషరీ ప్రోగ్నాస్టికేషన్, సంబంధించిన అనేక గ్రంథాలు వెలువడటంతో అదిఒక శాస్త్రంగా అభివృద్ధి చెందిందని ఆయన వివరించాడు. లా పెన్ మాట "ఫ్యూచరమ్" (భవిష్యత్తు) గ్రీక్ మాట "లాగోస్"ను (శాస్త్రం) కలిపి "ఫ్యూచరోలజీ"గా ఆయన ఆనాడు ప్రయోగించాడు.

శాస్త్రీయ అవలోకన

శాస్త్రీయ కమ్యూనిజానికి భవిష్యత్ శాస్త్రం పూర్తిగా విరుద్ధమయినదీ. శాస్త్రీయ అవలోకన (సైంటిఫిక్ (పోగ్నాస్టికేషన్) సూత్రాలను రూపొందించిన మార్క్స్, ఎంగెల్స్‌లు ఆనాడు ఊహాజనిత వాదానికి వ్యతిరేకంగానేకాక, పొజిటివిజమ్‌కు వ్యతిరేకంగానూ పోరాడారు. సమాజ భవిష్యత్తు పరిణామానికి సంబంధించిన గుణాత్మక మార్పులను శాస్త్రీయ అవలోకనద్వారా గ్రహించడం అసంభవమని ఆది అవకాశంలేదని ఆనాటి భూద్వవా తత్వవేత్తలు వాదించారు.

సామాజికాదాన దశకు సంబంధించిన ప్రత్యేక లక్షణాలు, పోషరీస్టు విప్లవాన్ని విశ్లేషణ చేయడం ద్వారా మార్క్సిస్టు సూత్రాలను లెనిన్ పరివుష్టం చేశాడు. పోషరీస్ట్ యూనియన్‌లో పోషరీస్టు ప్రతినిధులకు, అయిదు వర్షడం, శాస్త్రీయ అవలోకన సిద్ధాంత ప్రాతిపదికపైనే జరిగింది. అది ఆదరణలో జయప్రదమయింది.

ఇన్నాడు పశ్చిమ దేశాలలో బహుళ ప్రచారంలోకి వచ్చిన "భవిష్యత్ శాస్త్రం" శాస్త్ర విజ్ఞానం, టెక్నాలజీ, అర్థ శాస్త్రం, సామాజిక సంబంధాలు, జాతీయ అంతర్జాతీయ సంబంధాలు రోదసీ పరిశోధనలకు సంబంధించిన భవిష్యత్ అవలోకనం (పోషరీ ప్రోగ్నాస్టికేషన్, సంబంధించిన అనేక గ్రంథాల వెలువడటంతో అదిఒక శాస్త్రంగా అభివృద్ధి చెందిందని ఆయన వివరించాడు. లా పెన్ మాట "ఫ్యూచరమ్" (భవిష్యత్తు) గ్రీక్ మాట "లాగోస్"ను (శాస్త్రం) కలిపి "ఫ్యూచరోలజీ"గా ఆయన ఆనాడు ప్రయోగించాడు.

శాస్త్రీయ అవలోకన

శాస్త్రీయ కమ్యూనిజానికిభ

కార్మికవర్గ దినోత్సవానికి కవితా నీరాజనం

లెనిన్

లెనిన్ ! లెనిన్ ! ఓ లెనిన్ !
నిన్ను గురించి వ్రాయాలనిపిస్తూంది!
లేఖని కంపిస్తూంది,
ఒక హస్తం చాలదు
ఒక హృదయం చాలదు
జగత్తుగొని శత సహస్ర సానేక హస్తాలు సైకెత్తి
కోటి కోట్ల హృదయాలు గొంతెత్తి ఘోషిస్తున్న
లెనిన్ ! లెనిన్ ! ఓ లెనిన్ !
గగనపు ఎరని నుదుటిమీద
కాలపు ఖడ్గం రచించింది గాదా
సమ్ర పమానవ శ్రేణికి
శ్రేయో మార్గం చూపిన మేధ!
వ్యధా కులిత ధాత్రి మాతకు
విప్లవ మంత్రం నేర్పిన వేధా!
నిన్ను ప్రస్తుతించడానికి
ఒక హస్తం చాలదు
ఒక హృదయం చాలదు
లెనిన్ ! లెనిన్ ! ఓ లెనిన్ !
అను క్షణం జన్మిస్తున్నారు
కాలానికి తల ఒగ్గు తున్నారు
మరణిస్తున్నారు మనుషులు -
ఎప్పుడో ఎవరో ఒక వ్యక్తి
అఖిల ప్రజా కోటి హృదయ సంక్షోభాన్ని వీక్షిస్తాడు
మహోగ్ర శక్తియై లేస్తాడు
మానవతను రక్షిస్తాడు
లెనిన్ ! లెనిన్ ! ఓ లెనిన్ !
పలుచగా మెల్లగా వీచే పవనమే
మహారణ్యంలో చొరబడి
ప్రళయ ప్రభంజనమై విస్తుంది
దిక్కుల పిక్కటిల్లజేస్తుంది
భూమివి క్రక్కదలిస్తుంది
పొరలుగా తెరలుగా పర్వత శిఖరాన్ని ఢీకొని
పిడుగురుములతో గర్జిస్తుంది
కుంభవృష్టి కురుస్తుంది
భూమిని క్షాళితం చేస్తుంది
తెల్లగా చల్లగా ఎగసే ఉదయమే
భయంకరాంధకారాన్నిదుర్కొని
తీక్షణ తీవ్ర మహోగ్రజ్వాలలై
సమస్తాన్ని దహిస్తుంది.
లోకానికే కొత్తదారి తిస్తుంది
లెనిన్ ! లెనిన్ ఓ లెనిన్
ఎందరో మహానుభావులు బోధించారు
ఇంకెందరో ప్రవక్తలు ఆచరించారు
నీవు సాధించావు
నీవే ఒక జ్యోతివై
ఆధ్యోగతి నేతవై
విప్లవ విధాతవై నీవు సాధించావు
లెనిన్ ! లెనిన్ ! ఓ లెనిన్ !
నీవు జీవించే వున్నావు
మాస్కోలో కనిపించేది
నీ అశాశ్వత శాశ్వత శరీరమే
నీవు జీవించే వున్నావు
ఎల్లెడలా వ్యాపించే వున్నావు -
ప్రళయ బాధలకు కృంగిపోతూనే
ప్రగతి మార్గాన్ని చూపుతున్న
ప్రజా నాయకుల వదనాల్లో
ఆకలి కోరలు చీల్చిన గుండెలతో అల్లాడే -
ఆసహాయుల హృదయాల్లో
నీవు కనిపిస్తూనే వున్నావు
ఆఫ్రికా ఆరణ్యాలలో ఏరోపా గనుల్లో
అమెరికా కర్మాగారాల్లో
చెరుకు తోటల్లో ఎడారి బాటల్లో
నీవు కనిపిస్తూనే వున్నావు
దారుణ దురన్యాయాల నెదిరించ
బిగించిన పిడికిలిలో,
సమధర్మ స్థాపనకై శ్రేణియా త సాగించే
శ్రామిక సైన్యపు నడకలలో నవ విప్లవ స్ఫూర్తంలో
ప్రతి ఒక కరపత్రంలో నీవే కనిపిస్తున్నావు !
నీ వాక్కు వినిపిస్తూంది
అదిగో పాలకులను విచారించి పొరులిచ్చు తీర్పులో
భయకంపిత హృదయుని నిట్టూర్పులో
నీ వాక్కు వినిపిస్తూంది
ముక్త కంఠంతో ఘోషించు శ్రామికుల నినాదంగా
ప్రతి యువకుని వాదంగా
నవ విప్లవ వేదంగా నీ వాక్కు వినిపిస్తూంది
నీ వాక్కు ప్రజా విరోధ శక్తులను
దహించే బడబానలం
నీ వాక్కు వేదనా క్షుభిత హృదయాలకు
తీయని సలిలం !
కలకాలం నీ వాక్కు నా కలానికి బలం
లెనిన్ ! లెనిన్ ! ఓ లెనిన్

—అనిసెటి సుబ్బారావు

అగ్నిపుష్పాలు

నిప్పురవ్వలు
యివి ఎర్రని అగ్నిపుష్పాలు!
పిక్క-బలం పున్నవాడు
బక్క-చిక్క-నవాడి
బ్రతుకుని మంటజేపినప్పుడు
భగ్గుమన్న బక్క-వాడి
గుండెలోనుండి
ఎగిసిన నిప్పురవ్వలు
యివి ఎర్రని అగ్నిపుష్పాలు!
అధికార మదాంధుని
అమాయకుల ప్రాణాల
బలిగొని
ఆకాశాన్నంటే తన మేడకు
పునాది రాళ్లుగావేసి
కున్నప్పుడు
ఆ రాళ్ళ రాపిడిలో
పుటినట్టి ఏ నిప్పురవ్వలు
యివి ఎర్రని అగ్నిపుష్పాలు
సీసాలోని చుక్కలతో
నిషా ఎక్కి
సైసాతో ఆకాశంలోని
అందమైన చుక్కల
తోసుకోవాలని
తన వలలో వేసుకోవాలని
కామాతురుడు చేయిచేయ
చుక్కన్నెలకన్నుల్లోనుండి
కురిసిన నిప్పురవ్వలు
యివి ఎర్రని అగ్నిపుష్పాలు!
బటబయలు
పట్టపగలు
పట్టనడుమ నడివీధిలో
నగ్నంగావున్న న్యాయాన్ని
జూసి
'దార్జన్యం' కళ్ళు చెదిరి,
చెరప జూడ
గర్జించిన 'న్యాయం'
కంఠంలో నుండి
వర్షించిన నిప్పురవ్వలు
యివి అగ్నిపుష్పాలు
యీ నిప్పురవ్వలు
శాల్పేస్తాయ్
అధర్మాన్ని, అక్రమాన్ని
యీ అగ్నిపుష్పాలు
చీట్లు చీల్చి
లోకాన వెలుగురేఖలై
భాసిల్లుతాయి !!

—టి. గౌరీశంకర్

అరుణపతాకేర శరణం

—కె. ఛాన్డ్లెస్

రైతురాజా - రమ్ము నీవిక
పోర్మి కార్మిక - రెమ్ము నీవిక
దేశమందు ఆధర్మశక్తులు
రాజ్యమేలెను తెలుసుకొమ్మా
"రైతెరాజా"వి - వంతనీకిక

"వైకిసాన్" అని - పైఎగాలిని
ఓటుకొరకు - మాటువేసి,
ఎట్టరన్నాడు - నిమ్ము నమ్ము
గద్దెనెక్కిన క్షణమునుండే
తొండచెయ్యి చూపినారని
కండతడి నీ పెట్టెపెమి.
వెనుదిరగంటికి - నీదుకారిన
వేదుకోరా వేదుకానికి

వట్టిమాటలు మూటగట్టి,
గట్టిగా నీ యెదుట విప్పగ
బుట్టలోనా పడితివన్నా
పట్టజనిలోన విల్వితన్నా

భవబాధల నడచినంతనే
ప్రగతిపథమని సాధ్యమౌనా
లోన మతిపవు కిరం విందుకు
వ్యర్థవాక్కుల వలమ్మేమిరా

"భూమిపంచ-బూదకముతో
"గరీబ్ హటావో" - గారడీతో
ఆడినాడు - నాడతమ్మును
నాటినాడు - కాడతమ్మును
గారిమింగిన - కడువుండునే:
వేద్యమెడగకై-పాలము ఎండినే:
మోసపోతివి - మనక నెఱుగక
దోషమేమియు లేదు లెమ్మిక
ఎంతకాలము-వేచియుండువు
వంత రన్నదు ప్రతిపనంతను
మార్గ బలమును గోరివేసిన,
చిటుక గతియే - చిట్ట చివరకు
అరుణపతాకే పీ కరణమయ్యా:

కార్మికాళి కాదరణమయ్యా
దారిద్ర్య భూత హరణమయ్యా
రైతురాజు కాధరణమయ్యా

'మే' మొదటిరోజు

—పాణి

ఉరోజు
తొక్కుకోపే జనం
కొరకోపే జనం
రాళ్ళుకొట్టే జనం
ర క్తంచిందే జనం
ఎర్రజెండా ఎగరేసి
కత్తుడ కొడవళ్ళు
దూసిపించి
దండుగావస్తాడు
చెండుతూ వస్తాడు
ఈరోజు
ఈజనం
మాడుబంధు
దొక్కుల్లో
ఉండెయ్యుతూ
ఎగసివచ్చే ఏడవు
ఆది అడిది
గుండెలోంచి
గింగిరాలు తిరుగుతూ
గొంతు తంత్రుల్ని తెంచుతూ

దూసుకొచ్చే ఏడవు
మదూర భవిష్యత్తులో
ఎత్తువల్లాల్ని తడమనుచేసి
దేశ దేశాల పరిహద్దుల చెరపుతుంది
ఈరోజు
ఈ జనం
దిగిసిన
పిడికిళ్ళలో
ఎడతెరపి ఆగాటమే
మహాపోరాటమై
ఈ భూగోళం
రెండు చీలికల్ని
ఒక్కటిగా
ఒకెఒక్కటిగా
మలిచి మరీ
ముస్తుంది.
అందాకా ఈ రోజు
మే మొదటి రోజు
పిలి మండలా వస్తుంది
మరి గుండెల్లో
కదుస్తుంది.

"శ్రామికవర్గ సంస్కృతి"

--లెనిన్

